నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం 24 సెప్టెంబర్ 2025     5 పేజీలు





# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

## - కేంద్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి
## - 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్
## - పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాటాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాల వివరాలను పూర్తి స్థాయి గణాంకాలతో పక్కాగా అందించాలని అధికారులకు సూచించారు. ఆయా పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత నిష్పత్తిలో నిధులు (మిగతా 2లో)






# నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శ్రీనగర్ కాలనీ 45 డివిజన్లో ఇందూర్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బాలహనుమాన్ మందిరం పక్కన ఉన్న అండర్ బ్రిడ్జ్ పాడైపోయి ఉన్నందున వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నా క్రమంలో దాన్ని ప్రస్తుతం మరమ్మత్తు చేసి శాశ్వత పరిష్కారంగా డీపీర్ తయారు చేసి కొత్త బ్రిడ్జ్ నిర్మాణం చేపడతాం అని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు తలెత్త కుండా మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని కమీషనర్‌కి సూచించారు. రాష్ట్రంలో నిజామాబాదు కార్పొరేషన్‌ను పారిశుధ్యంలో మొదటిస్థానంలో నిలబెట్టే దిశగా ప్రతి అధికారి, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. నగరంలోని వీధి ద్వీపాల కోరత పెద్ద మొత్తంలో ఉందని వీలైనంత త్వరగా వీధి ద్వీపాలు ఏర్పాటుకు

(మిగతా 2లో)





## చుక్కాపూర్ ఆరోగ్య కేంద్రంలో
# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో




## రైస్ మిల్లు గోడ కూలి..
# ఇద్దరు దుర్మరణం

**సూర్య బోధన్**

మండల కేంద్రమైన మాలివాడలో పాడుబడ్డ ఓ రైస్ మిల్లు గోడ కూలి ఇంటిపై పడడంతో ఆ ఇంట్లో నిద్రిస్తున్న యువకుడుతోపాటు రెండు నెలల చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు.



మాలివాడకు చెందిన ఇందూరు మహేష్ (25) భార్య మహేశ్వరి తమ కూతురు రెండు నెలల చిన్నారి ఇంట్లో నిద్రిస్తున్నారు. మంగళవారం ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో వారి ఇంటి పక్కనే ఉన్న పాడుబడ్డ రైస్ గోడ ఒక్కసారిగా కూలి పక్కనే ఉన్న ఇల్లు రేకులపై పడింది. అందులో నిద్రిస్తున్న ఇందూర్ మహేష్, రెండు నెలల చిన్నారి అక్కడికక్కడే మృతిచెందగా స్థానికులు గమనించి వెంటనే ఆ మట్టిని తొలగించడంతో మహేశ్వరి గాయాలతో బయటపడింది. గాయపడిన ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా పాడుబడ్డ రైస్ మిల్లు శిథిలావస్థకు చేరినప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైస్ మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకొని మహేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన
# ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజను నిర్వహించారు. ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 65 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని, దేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ముందుం దని, పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు పాటుపడుతుందని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామంలో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు నాణ్యతతో నిర్మించాలని గుత్తేదారుడికి సూచించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, సహకార సంఘం చైర్మన్ ఇంగు రాములు, బస్వరాజ్,శశికాంత్, అవారి గంగారాం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయిస్తున్నాయి, ఎన్ని పనులు గ్రౌండింగ్ జరిగాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి వంటి వివరాలను పేర్కొనాలని, ఎం.పీ లాడ్స్ నిధులతో చేపడుతున్న పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో శాశ్వత ప్రాతిపదికన తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం నుండి వచ్చే నిధులు ఇతర వాటికి దారి మళ్ళకుండా నిర్దేశించిన పనులకే వాటిని వెచ్చించాలని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులపై దసరా సెలవుల అనంతరం తాను ప్రత్యేకంగా సమీక్ష జరుపుతానని, పూర్తి వివరాలతో సమావేశానికి రావాలని సంబంధిత అధికాం ంలను ఆదేశించారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి, మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్రిడ్జిలు, కల్వర్టులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. కాగా, నిజామాబాద్ %-% ఆర్మూర్ మార్గంలో అటవీ భూమికి సంబంధించి చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించడం జరిగిందని, త్వరలోనే ఈ మార్గంలోని రెండు ప్రదేశాలలో రోడ్డు విస్తరణకు మార్గం సుగమం అయ్యిందని ఈ సందర్భంగా ఎం.పీ అర్వింద్ వెల్లడించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో మూడవ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను మొదటి వరుసలో నిలుపాలని సూచించారు. పీఎంశ్రీ పథకం గురించి ఎం.పీ వివరాలు కోరగా, ఈ పథకం జిల్లాలో 8 పాఠశాలలకు కేంద్రం ద్వారా నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చించామని డీఈఓ అశోక్ తెలిపారు. మద్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు వెంటవెంటనే బిల్లుల చెల్లింపులు జరగాలని, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లు, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేయాలని ఎం.పీ సంబంధిత అధికారులకు సూచించారు. నాసిరకం కోడిగుడ్లు అందించిన కాంట్రాక్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఎం.పీ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ విషయమై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పందిస్తూ, గోదావరి, మంజీరా బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని పరీవాహక గ్రామాలకు ఆనుకుని ఉన్న పంటలు నీట మునగడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పంట నష్టం జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రభుత్వానికి సమగ్ర వివరాలతో నివేదిక పంపామని అన్నారు. అంత ేకాకుండా వరదల వల్ల ఇసుక మేటలు వేసిన పంట పొలాల్లో ఉపాధి హామీ కూలీల ద్వారా ఇసుక మేటలు తొలగించేలా చర్యలు తీసుకున్నామని, వివిధ గ్రామాలలో పనులు జరుగుతున్నాయని వివరించారు. పంట కోతలు పూర్తైన అనంతరం అన్ని చోట్ల ఇసుక మేటలను ఉపాధి హామీ కూలీలచే తొలగించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో వివిధ శాఖల ద్వారా కొనసాగుతున్న పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ది పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 185 మందికి ఇటీవలే మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి టాంటాం, మైకులలో ప్రకటనల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సము దాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహి స్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని అన్నారు. మల్లారం, బాబన్ సహబ్ పహాడి, సారంగాపూర్ హనుమాన్ మందిరం తదితర ప్రాంతాలలో రిజర్వ్ ఫారెస్ట్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని దిశా కమిటీ సభ్యులు ప్రస్తావించగా, పోలీస్, రెవెన్యూ శాఖల సహకారంతో సమగ్ర విచారణ జరిపి స్తామని, ఆక్రమణలను తొలగించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ సభ్యులు హన్మంత్ రావు, ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చుక్కాపూర్ ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ ( ఆరొగ్య ఉప కేంద్రం ) ను ఆకస్మిక తనిఖీ చేసినారు. ఈ తనిఖీలో కేంద్రంలో అందుతున్న ఆరొగ్య సేవల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో వసతులు మెరుగు పర్చాలని సూచించారు. నీటి సరఫరా వసతి కల్పించడానికి తగు ఏర్పాట్లు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదెశించారు. ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో రోజుకి ఎంత మంది రోగులు వస్తారు, ఎంత మంది గర్భిణీ లకు పరీక్షలు చేస్తున్నారు అని ఆరా తీశారు. గర్భిణీ పరీక్షల కోసం కావలసిన ఎక్సామినేషన్ మంచాలు / టేబుల్స్ ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో అందుబాటులో లేని విషయం గమనించిన కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని అడుగగా అవి సరఫరా లేవని తెలుపగా మొత్తం ఎన్ని ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లకు మంచాలు / టేబుల్స్ అవసరం అవుతాయో ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని ఆదేశించినారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరియు డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్ , జిల్లా ఉప వైద్య మరియు ఆరొగ్య శాఖా ధికారి డా. ప్రభు దయా కిరణ్ , వైద్య అధికారి డా. ఆదర్శ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్ చెప్పారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపాల వద్ద నిర్వాహకులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అమ్మవార్లకు పంపించిన పట్టు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పట్టు చీరలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మీసాల ప్రవీణ్ గౌడ్, పార్టీ నాయకులు, దుర్గామాత మాలదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బస్సు కోసం కామారెడ్డి డిపో మేనేజర్ కు వినతిపత్రం

**సూర్య కామారెడ్డి టౌన్**



రామారెడ్డి మండలం మోషంపూర్, ఉప్పల్ వాయి గ్రామాలకు బస్సు సౌకర్యం కలిపించాలని నూతన డిపో మేనేజర్ దినేష్ కు వినతిపత్రం అందజేశారు. ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం గతంలో నడిచేదని, ప్రస్తుతం రావట్లేదని, నేటి నుండైనా అదేవిదంగా రావాలని విద్యార్థులకు, నిత్యం కామారెడ్డి కి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి హాస్పిటల్ లాంటి అత్యవసర పనుల కోసం వెల్దామంటే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నామని దయచేసి తప్పకుండ బస్సు కావాలని మహిళలు తెలిపారు. కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ఉమాదేవి, సరస్వతి, రాజమణి, లక్ష్మి, రజిత, మరియు లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేస్తానని తెలిపారు.నిజామాబాదు కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు బీటీ,సీసీ రోడ్లు, డ్రైన్లు, ఓపెన్ జీమ్, పార్కుల అభివృద్ధి,కల్వర్టుల నిర్మాణానికి స్పెషల్ ఫండ్ వంద కోట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు.నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యం అని నగర ప్రజలకు మౌలిక సౌకర్యల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.రాత్రి సమయంలో ఆకాతాయిలు మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే గారు ఏసీపీకి మాట్లాడి రాత్రిసమయంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించేల చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రంలో మున్సిపల్ %రాజు% పావని గారు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, స్థానిక నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేష్, బొబ్బిలి వేణు, ఎరన్న బీజేపీ నాయకులు పవన్, ఆనంద్,కాలోని వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అన్నదాతకు నష్టం

**- తడిసిపోయిన మొక్కజొన్న కంటతడి పెడుతున్న రైతన్న**

**సూర్య వేల్పూర్**





వర్షాకాల ప్రారంభ కాలంలో మూడు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలకు చేయూతను అందించాయి. కానీ తదుపరి వర్షాలు లేకపోవడంతో పంటలు సమృద్ధిగా పండకపోవడంతో రైతన్న తీవ్ర ఆందోళనలకు గురయ్యాడు. ఎలాగో అలా మొక్కజొన్న పంటను పండించుకున్న రైతన్నకు కొద్దిగా ఊరట ను ఇచ్చింది. కానీ మొక్కజొన్న కోతలను నిర్వహించిన అనంతరం ఎండబెట్టిన మొక్కజొన్న పంట అకాల వర్షాల వల్ల పూర్తిగా తడిసిపోవడంతో మొక్కజొన్నకు మొలకలు రావడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే మొక్కజొన్న పంటను రైతులు అమ్మకాలు చేసి అట్టి డబ్బులు పసుపు పంట చేతి కి వచ్చేవరకు కాపాడుకుంటాడు. మొక్కజొన్న డబ్బులు చేతికి వచ్చే సమయానికి ముఖ్యమైన పండుగలు ఉండటంతో రైతన్న కుటుంబీకులతో సంతోషంగా జరుపుకునే సమయం ఇది. కానీ వరుణుడు రైతన్న పై ఆగ్రహంతో ఉన్నాడు. విపరీతమైన భారీ వర్షాల కారణంగా మొక్కజొన్న పంటను కోసిన రైతులు ఆరబెట్టే సమయంలో అకాల వర్షాలు కురియడం వల్ల పంట కాస్త చేతికి రాకుండా పోతుంది. మక్కలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక రైతులు దళారులను ఆశ్రయించడంతో వారు చెప్పిన ధరకే చేసేదేమీ లేక విక్రయిస్తున్నారు.ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి రైతులకు చేదోడు వాదోడుగా ఉండాల్సిన సమయంలో కొనుగోలు చేయకపోయేసరికి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట యొక్క ధర క్వింటాలకు 1900 రూపాయలు కావడంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని రైతులు ఆవేదన గురవుతున్నారు. ప్రభుత్వం తడిసిన మొక్కలను కూడా కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల వల్ల మొక్కజొన్న పంట పూర్తిగా తడిసిపోయి చేతికి రాకుండా పోతుందని అంటున్నారు. ప్రభుత్వం దృష్టిసారించి రైతులకు గిట్టుబాటు ధర కలిగే విధంగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## జిల్లా బాలబాలికల జట్లు సిద్ధం

**- ముగిసిన శిక్షణ శిబిరం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

35వ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాలబాలికల శిక్షణ శిబిరం మంగళవారం రోజుతో ముగిసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన అండర్-16 బాలబాలికల జట్ల వివరాలను ప్రకటించారు. 14 మందితో కూడిన జాబితాను ప్రకటించారు.బాలుర కబడ్డీ టీం కోచ్ అన్వేష్, మేనేజర్ వినోద్, బాలికల కబడ్డీ టీమ్ కోచ్ సాయిలు, మేనేజర్ అనురాధ సమక్షంలో ఇట్టి క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఈ నెల 17 నుంచి 23వరకు శిక్షణ తరగతులు చేపట్టి అత్యుత్తమ బాలబాలికల జట్టును జిల్లాకు ఎంపిక చేశారు. ఈ నెల 25 నుంచి 28 వరకు ముప్కాల్ భుదేవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఇట్టి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, పిడీ, పీఈటీలు, జాతీయ మాజీ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలోనే కొనసాగించాలి

**- అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత....**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం నందు లక్ష్మి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభను ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టో పెట్టిన విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇచ్చి. ప్రీ ప్రైమరీ స్కూలు మరియు పిఎం శ్రీవిద్యను అంగనవాడిలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని మాట్లాడడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడీల పైన పని




భారం పెరిగిపోతుందని దీని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని .అలాగే అంగన్వాడీలకు కొత్త మొబైల్ ఫోన్లు అలాగే ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ వరకు ఏదో ఒకటి చేయించాలని అలాగే టీచర్ల ఆయాల పోస్టులు భర్తీ చేయాలని. మెనూ చార్జీలు పెంచి డబుల్ సిలిండర్ ఇవ్వాలని అలాగే వంట పాత్రలు ఇంటి అద్దెలు చెల్లించాలని. బిఎల్ఓ డ్యూటీరదు చేసి పండగ సెలవులు ఇవ్వాలని ..రికార్డులు ప్రభుత్వమే సప్లై చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడి సెంటర్ లో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. అలాగే పెన్షన్ రిటైర్మెంట్ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు నూతన జిల్లా కమిటీ ఎన్నికయూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర కార్యదర్శిగా బాబాయ్ కోశాధికారిగా సరిత ఉపాధ్యక్షులుగా లక్ష్మి యాదమ్మ అనసూయ దేవకరణ మహాదేవి సహాయ కార్యదర్శులుగా విజయ సురేఖ సునీత సుమలత గౌరీ సవిత వీరితోపాటు 30 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఆర్థోపెడిక్ ఉచిత హెల్త్ క్యాంప్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా బొక్కలకు ఉచిత వైద్యం నిర్వహించినట్లు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం బొక్కల కోసం ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు స్పెషలిస్ట్ డాక్టర్ మధుకర్ బీరధర్, ఆర్థోపెడిక్, సి ఎచ్ సి మద్నూర్. ఈ కార్యక్రమానికి హాజరై బొక్కలకు వైద్యం అందించడం జరిగి ంది. మోకాలు నొప్పులు, చేయి, బొటన వేలు, పాదము చీలమండ గాయా లు, భుజం వ్యాయామాలు, హ్యాండ్ తెరిపి, జాయింట్ పెయిన్, వైద్యం నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందు లను పంపిణీ చేశారు. స్కానింగ్ కోసం జనరల్ హాస్పిటల్ పంపినారు.ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎం జ్యోతి, కవిత, నాగలక్ష్మి, చందబి, రజిత, శ్రీలత.ఆశాస్ తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

**- పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి**

**సూర్య మాక్లూర్**



ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న కుటుంబాలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు.మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో మేడె మౌనిక అనే లబ్ధిదారుకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవ్వగా నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారుకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఆర్మూర్ నియోజకవర్గంలోని గ్రామాలలో ఒక్క ఇల్లు కట్టిన పాపాన పోలేదు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నారన్నారు.అనంతరం లబ్ధిదారు ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏఎంసీ ఛైర్మెన్ సాయిబాబా గౌడ్,మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో చైర్మన్లు అశోక్,శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్,దయాకర్ రావు,మహబూబ్, ఆరిఫ్,భోజన్న,షబ్బీర్, రమేష్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన బిడ్డలకోసమే అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక సీమంతాలు

**- అసిస్టెంట్ సిడిపిఓ ప్రసన్న - ఐసిడిఎస్ సూపర్వైజర్. హారతి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఆరోగ్యవంతమైన బిడ్డల కోసమే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసి గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ హారతి తెలిపారు మంగళవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని ఒకటో వార్డు లోని ఎర్ర మన్ను కుచ్చ ప్రాంతంలో నీ అంగన్వాడి సెంటర్లో మంగళవారం ఐసిడిఎస్ అసిస్టెంట్ సిడిపిఓ అధికారిని ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎల్లారెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ హారతి, ఆధ్వర్యంలో పోషణ మాసం లో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు ఏర్పాటు చేశారు అంగన్వాడి సెంటర్లో ఏర్పాటుచేసిన పోషణ మాసం కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ ప్రసన్న చేతుల మీదుగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు , అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ హారతి మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్ వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలతో గర్భిణులకు.చీర, సారె, పూలు, పండ్లతో సీమంతాలు నిర్వహించడం ద్వారా గర్భిణులు ఆనందంతో ఉంటారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హారతి అన్నారు. మండలంలోని అన్ని అంగాన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసంలోని సీమంతాలు, అన్నప్రాసన వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్నిరకాల పోషకాహార పదార్థాలతో ఐసీడీఎస్ సింబల్ ఆకర్షణగా నిలిచింది. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ హారతి, అంగన్వాడి టీచర్ రాజమణి, ఆశా వర్కర్ మంజుల, ఆరోగ్య కార్యకర్త, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రానికి చెందిన నందిపేట కృష్ణ (33) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై తిరుపతి మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. కృష్ణ ఈనెల 19న పని నిమిత్తం ఇంట్లో నుండి వెళ్లి రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద గాలించారు. ఇప్పటివరకు అతని ఆచూకీ తెలియకపోవడంతో మంగళవారం కృష్ణ భార్య నందిపేట రుచిత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## రెండు బైకులు డి - ఇద్దరికీ గాయాలు

**సూర్య- నవీపేట్**

ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు స్వల్పంగా గాయపడిన ఘటన ఆదివారం చోటు చేస్తుందని ఎస్ఐ తిరుపతి తెలిపారు. వివరాల్లోకి వెళితే. మండల కేంద్రంలో పనులు ముగించుకొని నాళేశ్వర్ గ్రామానికి వెళ్తున్న ఓరగంటి భూమయ్య, కాలగడ్డ నడిపి గంగాధర్ ను ఎదురుగా వస్తున్న తోటరాజు అతివేగంగా వచ్చి తుంగిని పంప్ హౌస్ వద్ద ఢీకొట్టగా గంగాధర్, రాజు లకు స్వల్ప గాయాలయ్యాయి. భూమయ్య ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా దుర్గామాత ఉత్సవాలు ఆరంభం

**సూర్యకామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని మున్సిపల్ పరిధిలో విజయదశమి దేవీ నవ రాత్రుల పండగ సందర్భంగా దేవునిపల్లిలో 12th వార్డు బీజేపీ ఇంచార్జి దుర్గామాత దేవి అమ్మ వారికి కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం spr కాలనీ వాసుల కోరిక మేరకు దుర్గామాత మండపానికి సెంట్రల్ లైటింగ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఓబీసీ మోర్చ కార్యదర్శి గోవర్ధన్ మరియు కార్యవర్గ సభ్యులు కె. రజినీకాంత్, ప్రభాకర్ కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

## రెచ్చి పోయిన దొంగలు

**- 30 తులాల బంగారం చోరీ**

**సూర్య మోపాల్**



నిజామాబాద్ నగరంలో దొంగలు రెచ్చిపోయారు. ఓ ఇంట్లోకి చొరబడి 30 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. నగరంలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగింది. నాగారం లోని బ్రాహ్మణా కాలనీకి చెందిన పవన్ శర్మ ఇంటికి తాళం వేసి పూజకు వెళ్ళాడు. తిరిగి వచ్చే సరికి ఆయన ఇంట్లో చోరీ జరిగింది. ఇద్దరు యువకులు బైక్ పై వచ్చి తాళం పగుల గొట్టి ఇంట్లోకి చొరబడ్డాడు. లాకర్ లో ఉన్న 30 తులాల బంగారు ఆభరణాలును చోరీ చేసారు. ఈ మేరకు భాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసాడు.ఐదో టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరశీలించారు. భాధితుండి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కౌసల్యా దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు పనులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో ఆలయానికి వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని, వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మంగళవారం సాయంత్రం నుండి కౌసల్య దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబచ్చుగారి జ్ఞానప్రకాష్ రెడ్డి తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరమ్మత్తు పనులను ప్రారంభించినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు

## దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



దుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మండలంలోని ఇసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు అన్నారు. మంగళవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో గల మార్కండేయ మందిరంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి కానుకలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రతీ కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# నన్ను పట్టించుకోరా ..

**సూర్య- నవీపేట్**

భారతదేశానికి స్వతంత్రం సాధించిన నాయకులలో అగ్రగన్యుడు ప్రజలు అతని మాహాత్ముడు, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలలు. సాహాయ నిరాక రణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు కాగా అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటి చెప్పిన మహాత్ముడి విగ్రహం కళ్ళజోడు లేక రంగులు వెలిసిపోయి దర్శనమిస్తోంది. ఏడాదికి ఒక్కసారి ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను మాత్రం పలువురు రాజకీయ నాయకులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఫోటోలకు ఫోజులిచ్చి మర్చిపోతున్నారు. ప్రధాన ప్రభుత్వ కార్యాలయా లకు రోజు ఎంతోమంది నాయకులు, ఉద్యోగు లు, ప్రజలు ఆయన ముందు నుంచే వెళ్తారు. కానీ ఏ ఒక్కరు పట్టించుకోరు. గ్రామ పంచా యతీ కార్యాలయం సమీపంలో ప్రధాన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం కళ్లద్దాలు ఊడిపోయి, కనీసం రంగు లకు నోచుకోవడం లేదని, ప్రజా ప్రతిని ధులు, అధికారులు విగ్రహ నిర్వహణ గాలికి వదిలే సారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహనీ యుడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వరకైనా ఆయన విగ్రహం అలంక రణకు నోచుకుంటుందా లేదా తేలాలి అంటే జయంతి వరకు ఆగాల్సిందేనా.

**మీ వల్ల కాకపోతే చెప్పండి..**

ప్రధాన చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కళ్లద్దాలు లేక చాలా రోజులు అవుతున్న ప్రజా సంఘల నాయకులు,





ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుడు ఓడ్డే రవి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మహాత్ముడి విగ్రహానికి రంగులు వేసి కళ్లద్దాలు ఏర్పాటు చేయాలని కోరినారు. మీ వల్ల కాకపోతే చెప్పండి మేమే రంగులు వేసి, కళ్లద్దాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## 33 వ వార్షికోత్సవ సందర్భంగా ముత్యాల పోచమ్మ ఆలయంలో నేడు అన్నదాన కార్యక్రమం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ పరిసర గ్రామాల ప్రజలకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా , చైతన్య యూత్ , హిందూ యువ సేన 33వ వార్షికో త్సవ ఉత్సవాల్లో భాగంగా నేడు బుధవారం రోజు అన్నపూర్ణ దేవి అవతారం సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ను ఏర్పాటు చేస్తున్నట్లు చైతన్య యూత్ సభ్యులు కొండం గారి (ప్యాలాల) రాములు, హిందూ యువసేన యువకులు,శివ ప్రసాద్,భాను ప్రసాధ్ సన్నిహితులు ఒక ప్రకటనలో తెలిపారు పట్టణ, పరిసర గ్రామాల లోని భవాని మాల ధారులు, భక్తులు , ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ప్రజలందరినీ ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారి సేవలో భాగస్వాములవ్వాలని, అమ్మవారి దివ్య ఆశీస్సు లు పొందాలని తెలిపారు అన్నప్రసాద వితరణ సమయం మధ్యాహ్నం 1.45 నుండి ప్రారంభమవుతుందని భక్తులందరూ రావాలని కోరారు

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకున్ని సన్మానించిన

**- పిఎసిఎస్ వైస్ చైర్మన్, మత్త మాల**

**- ప్రశాంత్ గౌడ్**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకుడు సయ్యద్ గఫర్ ను పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. సయ్యద్ గఫర్ ఎల్.ఎల్.బి పూర్తి చేసుకోవడంతో, శుభాకాంక్షలు తెలిపిన ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శకవత్ అలి, మహేష్, సాయి ప్రసాద్, నజీబ్, తకి ఉల్లా, సయ్యద్ అషు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ జడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మంగళవారం స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు.దసరా నవరాత్రుల సందర్భంగా దుర్గామాత అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో నేరాలు, రోడ్డు ప్రమాదాలపై మంగళవారం రోజున పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు మంగళవారం దొంగతనాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, షీ టీమ్స్, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో షీ టీమ్స్ సభ్యులు మహిళా పిసి సౌజన్య, పిసి భూమయ్య, భాను పాల్గొని ప్రజలకు టోల్‌ఫ్రీ నంబర్ 1930 ద్వారా సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 చేయాలని సూచించారు. షీ టీమ్స్ సంబంధిత నంబర్ 8712686094 ను కూడా తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్‌లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చిన్నారులపై జరుగుతున్న లైంగిక నేరాలు, బాల్య వివాహాలు, మహిళా భద్రత పట్ల బరొసా టీమ్ అవగాహన కల్పించింది. అదేవిధంగా, యువత తల్లిదండ్రుల సలహాలను గౌరవించాలని, సోషల్ మీడియా వేదికల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు. శేషారావు, పిసి ప్రభాకర్, సాయిలు పాటలు, మాటలతో ప్రయాణికులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు.

## డిపో మేనేజర్ గా దినేష్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో బదిలీలలో భాగంగా ఖమ్మం డిపో నుండి కామారెడ్డి జిల్లా కేంద్రం డిపోకు బదిలీ అయిన డిపో మేనేజర్ పి దినేష్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దినేష్ కుమార్ రీజినల్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. కొత్త బాధ్యతల్లో రవాణా సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. రీజినల్ మేనేజర్ జోష్ణ మాట్లాడుతూ కామారెడ్డి డిపో కార్యకలాపాలు సక్రమంగా జరిగేందుకు తమ వంతు సహకారం అందిస్తానని సందర్భంగా ఆమె తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో చిక్లీ కాంగ్రెస్ నాయకులు

**సూర్యమాక్లూర్**



మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో చిక్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోజన్న,షబ్బీర్,రమేష్,అశోక్,కాశీరాం,బుచ్చన్న పాల్గొన్నారు.

## వీధికుక్కల స్వైరవిహారం
# చిన్నారులకు గాయాలు

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలో వీధికుక్కలు వీరవిహారం చేస్తున్నాయి. చిన్నారులను గాయపరుస్తున్నాయి. కుక్కల వల్ల చిన్నారులు, వృద్ధులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బోధన్ పట్టణంలో..**

బోధన్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో వీధికుక్కలు మంగళవారం మధ్యాహ్నం ఇద్దరు చిన్నారులను గాయపర్చాయి. వార్డులోని మూడేళ్ల అనిషా అనే బాలికను, రెండేళ్ల షేక్ ఉమర్‌ను విచక్షణారహితంగా కరిచాయి. వెంటనే వారి కుటుంబీకులు బోధన్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వీధికుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## నిజాంసాగర్ 13 గేట్ల ద్వారా నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు 13 వరద గేట్ల ద్వారా 1లక్షా 351 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్ తెలిపారు. మంగళవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 75,892 క్యూ సెక్యుల నీరు ఇన్ ఫ్లో గా వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1403.34 అడుగుల నీరు నిలువ ఉందని, టీఎంసీలలో 17.80 టిఎంసిలకు గాను 15.44 టిఎంసిల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో నుండి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుందన్నారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు మంజీరా లోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలను సూచించారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో భాగంగా, మంగళవారం IDOC లో BC, SC, ST సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో DSCDO వెంకటేశ్, DBCDO జయరాజ్, DTDO సతీష్ యాదవ్, ABCDO చక్రధర్, HWOలు పవన్, సునీత, స్వప్న, సరిత, గంగాసుధ, మంజుల, సుజాత, స్వామి, రాజేశ్వర్, TNGOs అధ్యక్షులు వెంకటరెడ్డి, దేవరాజు, విద్యార్థినులు, వసతి గృహ సిబ్బంది మరియు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జుక్కల్ ఎల్లారెడ్డి కామారెడ్డి ఎన్నికల నిర్వహణ అధికారులతో పెండెన్సీ డిస్పోజల్ పై ప్రత్యేక సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ముగ్గురు ఇఆర్వోలకు, జుక్కల్, కామారెడ్డి,ఎల్లారెడ్డి, పెండెన్సీ లో ఉన్న ఫామ్ సిక్స్,ఫారం సెవెన్,ఫామ్ ఎయిట్ లను పరిష్కరించాలని ఆదేశించారు.

# సాయి కీర్తి కళాశాలలో షి టీమ్ అవగాహన



**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ సాయి కీర్తి కళాశా లలో మంగళవారం షి టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రవ ాానికి పోలీసులు అనిల్, ప్రియాంక హాజరై విద్యార్థినులకు షి టీమ్ సేవలు,మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు,సాయం కోసం అందు బాటులో ఉన్నవన రుల గురించి విశదీకరి ంచారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడు తూ మహిళలు ఎక్కడైనా వేధిం పులకు గురైతే వెంటనే షి టీమ్ హెల్ప్‌లైన్ నంబర్లు, 100, హాకాయ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.మహిళల భద్రత, రక్షణ కోసం ఎప్పుడూ షి టీమ్ పక్కనే ఉంటుంది.మీలో ఎవరికైనా సమస్య ఎదురైతే ధైర్యంగా మాతో పంచుకోండి అని ప్రియాంక పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ కాపర్తి శివరాజు మాట్లాడుతూ విద్యార్థినులు స్వీయరక్షణపై అవగాహ న కలిగి ఉండాలని,భయపడకుండా న్యాయం కోసం ముందుకు రావాలని సూచించారు.మహిళల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.విద్యార్థులు ఈ సందర్భంగా షి టీమ్ అధికారుల ను ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు.హెల్ప్‌లైన్ నంబర్ల విని యోగం, అత్యవసర సమయాల్లో చేయాల్సిన చర్యలపై పోలీసులు విద్యార్థినుల కుడెమోనిస్ట్రేషన్నూడాఇచ్చారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థు లు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. విద్యార్థినులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమా లు ధైర్యాన్ని కలిగిస్తాయని,భవి ష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.



## సూపరింటెండెంట్ పై దాడి ఘటనకు నిరసన తెలిపిన జి జి హెచ్ డాక్టర్లు , విద్యార్థులు

**సూర్య ఇందూర్**

మహబూబాబాద్ మెడికల్ కాలేజీ అనుబంధ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌పై దాడి ఘటనకు వ్యతిరేకంగా నిజామాబాద్ మెడికల్ కాలేజీ %ఽ% జీజీహెచ్ అధ్యాపకులు, వైద్య విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ రోజు ఉదయం 11 గంటలకు జీజీహెచ్ వద్ద అధ్యాపకులు మరియు వైద్య విద్యార్థులు నల్ల రిబ్బన్లు ధరించి సంఘీభావం ప్రకటించారు. ఒక లిఅపస్మారక స్థితిలో మరియు 60% కన్నా తక్కువ ఆక్సిజన్ శాతం తో వచ్చిన రోగి మరణానంతరంలి ఆ రోగి అటెండెంట్స్ , వైద్యులపై మరియు మెడికల్ సూపరింటెండెంట్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. డాక్టర్లకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో స్పెషల్ పోలీసు ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్యులు గౌరవప్రదంగా పనిచేయడానికి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రాద ్మిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ వీణ తెలిపారు. ఇందులో మహిళలకు గైనకాలజిస్ట్ మరియు ఆర్థోపెడిక్ తదితర వ్యాధులకు పరీక్షలు చేసినట్లు ఆమె తెలిపారు. స్పెషల్ డాక్టర్స్ గీత, శ్రీకాంత్, భుజంగ రెడ్డి, వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వేణు ఆరోగ్య కార్యకర్తలు, వేణు ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం శ్రీలత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి భక్తుల విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప సన్నిధానానికి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వైద్యుల సంతోష- లక్ష్మణరావు దంపతులు 15 వేల ఒక రూపాయి విరాళాన్ని మంగళవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు విరాళా దాతలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య రక్షణ కోసం చేపట్టిన స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మండలంలో విజయవంతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి, మల్లుపల్లి,ఇసన్న పల్లి, కాచాపూర్ గ్రామాలలో మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసర మున్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమిత, ఎం.ఎల్.హెచ్.పిలు పూజా, ప్రశాంత్, ఏఎన్ఎంలు శ్యామల,మాధవి, యశోద, సూపర్వైజర్ రాజమణి, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరా లను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ బతుకమ్మ సంబరాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మ సంబరాలను మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా, సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడిలో నీటిలో వదిలారు.ఈ కార్యక్రమంలో మండల ఐకెపి ఏపీఎం ప్రసన్న రాణి, ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు, గ్రామ సంఘం సహాయ కులు, డ్వాక్రా సంఘాల మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ప్రారంభం

**సూర్య బాన్సువాడ రూరల్**



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కలలను సాకారం చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు ప్రత్యేక కృషి ఫలిత ంగా ఈ రోజు 13వ వార్డు టీచర్స్ కాలనీలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద గృహాల నిర్మాణానికి శుభారంభం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గృహ కల నిజం కావడానికి సహకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం,పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజుకి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతోందని అభినందిం చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ఖాలెద్, శ్రీ రాయిస్, యువ నాయకుడు మహమ్మద్ గౌస్, మున్సిపల్ సిబ్బంది ఏఈ వార్డు ఆఫీసర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మహేందర్ ని సన్మానించిన భాజపా నాయకులు

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండలం నూతన ఎస్సైగా మహేందర్ బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఎస్సైని సన్మానించడం జరిగిందని భాజపా మండల అధ్యక్షుడు నాగిళ్ల సాయికిరణ్ తెలిపారు. ఆయన వెంట భాజపా మండల కార్యదర్శి మల్లెల యోగేష్, ఉపాధ్యక్షులు నూకల రాములు, హనుమాన్లు, కొట్టే వినేష్, సాయిబాబా, బసవరాజ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన విద్యార్థిని " రక్షిత "



**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో సబ్ జూనియర్స్ బాల,బాలికల కబడ్డీ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవానిపేట పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.ఆర్ రక్షిత కామారెడ్డి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది.కబడ్డీ క్రీడా జట్లు ఈనెల25-9-20025 నుండి 28-09-20025 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి 35వ సబ్ జూనియర్స్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థిని కే.ఆర్ రక్షిత ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ నవీన్ కుమార్,ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## లక్ష గాజులతో అమ్మవారి అలంకరణ

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పార్వతీదేవిని లక్ష గాజులతో సుందరంగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు.



## వర్షాల వల్ల దెబ్బ తిన్న రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీ రాజ్ రోడ్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డుకు జరుగుతున్న మరమత్తు పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరగా మరమ్మత్తులు చేసి పునరుద్ధరించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రజా రవాణాకి ఇబ్బంది కలగకుండా సకాలములో రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ దుర్గాప్రసాద్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ స్వామి దాస్, ఏఈసంజయ్ తదితరులు ఉన్నారు.

## పోచారం ప్రాజెక్టు వద్ద పోలీసుల హెచ్చరికను పట్టించుకోని నలుగురిపై కేసు నమోదు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

పోచారం ప్రాజెక్టు వద్ద పర్యాటకులెవ్వరు వెళ్ళకూడదని పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా, పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా మంగళవారం ప్రాజెక్టు వద్దకు వెళ్లిన హైదరాబాద్ కు చెందిన నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతున్నందున, ప్రాజెక్టు సందర్శన కోసం వచ్చిన మెదక్ పట్టణానికి చెందిన ఓ యువకుడు ఇటీవల ప్రాజెక్టు వద్ద ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. దీంతో ప్రాజెక్టు వద్దకు పర్యాటకులెవ్వరు వెళ్లకుండా ఉండేందుకు ప్రాజెక్టు వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పోలీసులు పికెటింగ్ సైతం నిర్వహిస్తున్నారు. మంగళవారం పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేయకుండా ప్రాజెక్టు వద్దకు వెళ్లిన హైదరాబాద్ లోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహమ్మద్ సైఫుల్లా ఖాన్, మొహమ్మద్ సనాఉల్లా ఖాన్, మహమ్మద్ లాలు ఖాన్, మలక్ పేట్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ వదూద్ ల పైన కేసు నమోదు చేసినట్టు ఎస్సై భార్గవ్ కూడా తెలిపారు.